క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ స్వాతి రెసిడెన్సీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, 11కేవీ చిత్ర లేఅవుట్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపోనుంది.

కాంగ్రెస్‌లో చేరిక



నర్సింహారెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న యువత

బడంగ్‌పేట్: బాలాపూర్‌కు చెందిన సుమారు 50 మంది యువకులు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీకోసం కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర జైహింద్‌కుమార్, జంగయ్య, చేరినవారిలో సురేందర్, వినయ్, ప్రమోద్, అరుణ్, మహేష్, పవన్, శ్రీనివాస్, శంకర్, మధు, రజినికాంత్, ఇమ్రాన్, అబ్దుల్ తదితరులున్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు పితృవియోగం

తుక్కుగూడ: మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్‌కు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి జగదీశ్వర్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. జగదీశ్వర్ మృతి పట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

బోనమెత్తిన భూబాధితులు



ఊరేగింపుగా తరులుతున్న భూ బాధితులు

బడంగ్‌పేట్: దావుత్‌ఖాన్‌గూడలోని సర్వేనంబర్-2లో బడంగ్‌పేట దళిత కుటుంబాలు మా భూమి మాకు కావాలని కోరుతూ.. పక్షం రోజుల నుంచి పలు రూపాల్లో నిరసన దీక్షలు చేపడుతున్నారు. ఆదివారం బోనాలు ఎత్తుకుని మహిళలు అదే భూమిలో సాగుచేసుకుంటున్న కాలంలో ఏర్పాటు చేసుకున్న అమ్మవారి ఆలయానికి తరలివచ్చి నైవేద్యం సమర్పించే నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సబితారెడ్డి కరుణించి మా భూములు మాకు దక్కేలా చూడాలని విన్నవించారు. నిరసన దీక్షలో పాల్గొన్న వారిలో శ్రీనివాస్, శ్రీను, రమేష్, రాములు, సురేష్, కుమార్, ఉమాకాంత్, అంజయ్య, అండాలు, విజయ, జ్ఞానేశ్వర్, లక్ష్మమ్మ, ముత్యాలు సత్తయ్య, రాజ్‌కుమార్, నాగభూషణం, జ్యోతి పాల్గొన్నారు.

శేరిగూడలో పోచమ్మ బోనాలు

ఫలహారబండి ఊరేగింపు



ఫలహార బండి ఊరేగింపులో బీఆర్‌ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్

ఇబ్రహీంపట్నం: శేరిగూడ గ్రామంలోని పోచమ్మ అమ్మవారి బోనాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండలం సాధించే వరకు పోరాటం ఆగదు

వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం సాధించే వరకు పోరాటం చేస్తా మని వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి అన్నారు. మండలం ప్రకటించే వరకు దీక్షలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కూడా కొనసాగించారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, అనంతరాములు, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత డేవిడ్, దామోదర్, రాజు, బాబు, బాలస్వామి, రాములయ్య, రేణురెడ్డి, నాగయ్య, మల్లయ్య, పవన్ వాల్మీకీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ

బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో ఆదివారం తీజ్ పండుగను మేరమ్మ యాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొన్నారు. బంజారా సోదరి సోదరమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, శ్రీనివాస్, బంజరా నాయకులు, మహిళలు పాల్గొన్నారు. – బడంగ్‌పేట్



తీజ్ ఉత్సవాల్లో మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

లెనిన్‌నగర్‌లో కాంగ్రెస్ నేతల పర్యటన

మీర్‌పేట: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో లెనిన్‌నగర్‌లో అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ పార్టీ మీర్‌పేట కార్పొరేషన్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన లెనిన్‌నగర్‌లోని బస్తీల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే బస్తీలు జలమయం అవుతాయని, అధిక ఇంటి పన్నులు, నల్లా బిల్లులతో పేద ప్రజలపై భారం పడుతోందన్నారు. 2014 నుంచి నేటివరకు లెనిన్‌నగర్ ప్రాంతంలో ఏం అభివృద్ధి చేశారో స్థానిక బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు తెలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లెనిన్‌నగర్‌లో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ధరావత్ స్వామినాయక్, బాలకృష్ణగౌడ్, సిద్ధేశ్వరచారి, వీరన్న, సురేష్, శివ, సంతోష్, మమత, లక్ష్మి, ప్రసన్నకుమారి, హేమలత, వరలక్ష్మి పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

పల్లవి ఆధ్వర్యంలో 5కే రన్

బడంగ్‌పేట్: సైబర్ సేఫ్టీ అవేర్‌నెస్‌ను ప్రోత్సహించడంలో భాగంగా ఆదివారం బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, ఎడిస్టీస్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో 5కె రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబర్ క్రైం విభాగానికి చెందిన రమేష్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్ సీఈఓ మల్కా యశస్వి విచ్చేసి 5కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైబర్ క్రైం సేఫ్టీపై మోడల్ కరిక్యూలమ్ ప్రవేశపెట్టడంపై పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిని ఎలా ఎదుర్కోవాలో వివరించారు. సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహిద్దామన్నారు. సుమారు 1200 మంది విద్యార్థులు 5కె రన్‌లో భాగస్వాములయ్యారు. 5కె రన్‌కు సహకారం అందించిన పలు ఫౌండేషన్ నిర్వాహకులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సుశీల్‌కుమార్, ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



5కె రన్ పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

నిధులు లేక నిలిచిన అభివృద్ధి

- ప్రారంభోత్సవానికి నోచుకొని పనులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. నత్తనడకన నిర్మాణాలు

మహేశ్వరం: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో గత తొమ్మిదేళ్ల కాలంలో మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఇటీవల మంత్రి సబితారెడ్డి ప్రత్యేక చొరవతో మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డైట్ కళాశాల, ఎస్టీ గురుకుల హాస్టల్, పాలిటెక్నిక్ కళాశాల, ఇంటర్ కళాశాల, మోడల్ స్కూల్‌కు అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనం నిర్మాణాలను చేపట్టారు. అలాగే, మహేశ్వరం గేటు నుంచి మండల కేంద్రం వరకు నాలుగు వరుసల రోడ్డు, ఎల్‌ఈడీ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్స్, మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు, మార్కెట్ నిర్మాణం, సహకార సంఘం బ్యాంకు భవనం, గ్రంథాలయ భవనం నిర్మాణం చేపట్టారు. నూతన తహసీల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి నిధులు లేక పోవడంతో అసంపూర్తిగా ఉంది. మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి నూతన భవనం 95 శాతం పనులు పూర్తయి 5 శాతం పనులు పెండింగ్‌లో ఉండడంతో ఆస్పత్రి భవనం ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. అమీర్‌పేట్ గ్రామ పంచాయతీ మోడల్ కార్యాలయం పనులు నిధులు లేకపోవడంతో నిలిచిపోయాయి. మన్సాన్‌పల్లి గ్రామ సమీపంలో సుమారు 2500 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయిన ఇప్పటివరకు ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. అలాగే, తుమ్మలూరు రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. మన్సాన్‌పల్లి– కోళ్లపడకల్ వయా ఘట్టుపల్లి బీటీ డబుల్ రోడ్డు నిర్మాణం, నాగారం– కోళ్లపడకల్ వయా మన్సాన్‌పల్లి చౌరస్తా బీటీ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఎక్సైజ్ కార్యాలయాల నూతన భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. కొన్ని పనులకు నిధులు సరిపోక నిలిచిపోయాయి, మరి కొన్ని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నత్తనడకన కొనసాగుతున్నాయని పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని, పూర్తయిన పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.



ప్రారంభోత్సవానికి నోచుకొని డబుల్ బెడ్ రూం ఇళ్లు



అర్ధాంతరంగా నిలిచిపోయిన రెవెన్యూ కార్యాలయం



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఆస్పత్రి భవనం

నిధులు మంజూరు చేయాలని వినతి



బడంగ్‌పేట్: చెక్కు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు: మండలంలోని గుమ్మడవెల్లి సర్పంచ్ గౌర ప్రభాకర్ ఆదివారం మంత్రి సబితారెడ్డిని కలిసి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గుమ్మడవెల్లి నుంచి తిమ్మాపూర్ మధ్యలో బీటీ రహదారి నిర్మాణం చేపట్టాలని, గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో భూగర్భడ్రైనేజీ, సీసీ రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రికి విన్నవించారు. ఆమె సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ 9వ డివిజన్‌లోని అశోక్‌రెడ్డి కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు కోఆప్షన్ సభ్యులు మర్రి జగన్మోహన్‌రెడ్డి ముందుకు వచ్చారు. తల్లిదండ్రులు లేకపోవడంతో చిన్నారులు దిక్కులేని స్థితిలో ఉన్నారు. దీంతో ఆదివారం వారికి రూ.50 వేల చెక్కును మంత్రి సబితారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బడంగ్‌పేట కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్



విద్యార్థులను సత్కరిస్తున్న సినీ నటుడు ప్రదీప్

దిల్‌సుఖ్‌నగర్: చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని ప్రముఖ సినీ నటుడు ప్రదీప్ అన్నారు. తపస్య కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ సీఏ, సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కొత్తపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో ఉద్దాన్ టాపర్స్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రదీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రణాళికతో ముందుకెళ్తే అనుకున్న లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల డీజీఎం వెంకట్ రెడ్డి, వర్టికల్ హెడ్స్ సతీష్, శ్రీధర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

డీసీసీబీ వైస్ ఛైర్మన్

తుర్కయంజాల్: కరాటేతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని వీఎన్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటేతో శారీరకంగా, మానసికంగా ధృడంగా మారుతారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొంతం యాదిరెడ్డి, మేతరి శంకర్, కరాటే మాస్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఆమనగల్లు: మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ శాఖ ఏడీఏ పంజుగుల వెంకటేశ్వర్లుగౌడ్ భార్య వాణి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న గౌడసంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల ఎంపీటీసీ కొత్త పాండుగౌడ్, యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మండల గౌడసంఘం అధ్యక్షుడు నర్సింహాగౌడ్, వెంకటయ్యగౌడ్, కొప్పుల జగన్‌గౌడ్, యాదయ్యగౌడ్, బాలయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజ సత్సంగ్

తుర్కయంజాల్: జాంబ పురాణం శ్రామిక కులాల, సామాజిక సాంస్కృతిక చరిత్ర అని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజ సత్సంగ్ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుల పురాణాధ్యయనం అంటే సమాజ అధ్యయనమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు తూళ్ల నరసింహా గౌడ్, బీఎస్పీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వద్దిగళ్ల బాబు, బీఆర్‌ఎస్ నాయకులు యాదిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలంలో బీటీరోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 8.24 కోట్లు మంజూరు చేసిందని జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ చెప్పారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనురాధ మాట్లాడుతూ పోలెపల్లి గేటు నుంచి సింగంపల్లి మీదుగా ఆకుతోటపల్లి వరకు రూ.3 కోట్లు, పోలెపల్లి గేటు నుంచి మంగళికుంటతండా బీటీరోడ్డు మరమత్తులకు రూ.64 లక్షలు, జంగారెడ్డిపల్లి నుంచి చంద్రాయణపల్లి వరకు రూ.3.10 కోట్లు, పోలెపల్లి నుంచి కొత్తకుంట తండా వరకు రూ.1.50 కోట్లు మంజూరయ్యాయని ఆమె చెప్పారు. త్వరలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఈ పనులను ప్రారంభిస్తారని ఆమె వివరించారు. మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దోనాదుల కుమార్, పరమేశ్, రాజు, కేశవులు, వెంకటయ్య, సైదులు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనురాధ

దళితబంధు తరహాలో గౌడబంధు



సమావేశంలో మాట్లాడుతున్న అల్లాజీగౌడ్

గౌడసంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్

ఆమనగల్లు: గౌడ కులస్తులను ఆదుకోవడానికి దళితబంధు తరహాలో గౌడబంధు పథకం అమలు చేయాలని కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గ గౌడసంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్ డిమాండ్‌చేశారు. ఆమనగల్లు పట్టణంలోని భవానీ గార్డెన్స్‌లో ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గ గౌడసంఘం, గౌడ యువజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులకు గౌడబంధు పథకం అమలు చేయాలని, ఎక్సైజ్ పాలసీలో భాగంగా వైన్‌షాపుల కేటాయింపులో 14 శాతం రిజర్వేషన్ అమలు చేసినందునా సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా చుక్క అల్లాజీగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. వైన్‌షాపుల కేటాయింపులో టెండర్ల రుసుమును రద్దు చేయాలని లేదా దరఖాస్తులో వైన్ షాపు రాని పక్షంలో తిరిగి రూ.2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్తులకు న్యాయం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారంగా బీసీ యాక్ట్‌ను కూడా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన యాచారం వెంకటేశ్వర్లుగౌడ్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో గౌడసంఘం కల్వకుర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ విజేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు రుక్కులుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జగన్‌గౌడ్, కోశాధికారి రవీందర్‌గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గంగారవీందర్‌గౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి

అభివృద్ధి కమిటీ మండల ప్రధాన కార్యదర్శి పెంటయ్య

తలకొండపల్లి: గొర్రెలు, మేకల పంపిణీని వేగవంతం చేయాలని గొర్రెల మేకల అభివృద్ధి కమిటీ మండల ప్రధాన కార్యదర్శి జల్లెల పెంటయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు చిన్న మల్లయ్య అధ్యక్షతన గొర్రెల, మేకల పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండో విడత పంపిణీ చాలా ఆలస్యమైందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గొల్ల, కురుమ, యాదవ్‌లు పని లేక పస్తులుండే పరిస్థితి దాపురించిందన్నారు. రెండో విడత పంపిణీలో దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్ల యూనిట్ల కోసం ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రాలను రద్దు చేయాలని కోరారు. డీడీలు చెల్లించిన లబ్ధిదారులందరికీ గొర్రెలను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్న మల్లయ్య, కోశాధికారి తిరుపతి, పడకల్ పెంటయ్య, మల్లేశ్, శ్రీను, సీఎంపీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నిరుద్యోగ సమస్య పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా ఎంకేఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఎస్‌ఐ పరీక్ష ఫలితాల్లో పలు పోస్టులకు, ఇతర ఉద్యోగాల నిమిత్తం ఎంపికైన ధర్మన్నగూడెంకు చెందిన రావుల శివ (సబ్ జైలర్), నందివనపర్తి గ్రామానికి చెందిన జెనిగ రమేశ్ (ఎస్పీఎఫ్ ఎస్‌ఐ), మాల్ గ్రామానికి చెందిన మహ్మద్ సోహెల్ (సివిల్ ఎస్‌ఐ)లు ఆదివారం ఇబ్రహీంపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నిట్టు జగదీష్, జెర్కొని రాజు పాల్గొన్నారు.



యాచారం: ఎమ్మెల్యేను కలిసిన ఎస్‌ఐ ఉద్యోగాలు సాధించిన యువత

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

ఇబ్రహీంపట్నం: ఎంకేఆర్ ఫౌండేషన్‌లో ఉచిత శిక్షణ పొంది ఎస్‌ఐ పోస్టులకు ఎంపికైన పలువురు అభ్యర్థులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలను తెలియజేశారు. ఎంకేఆర్ ఫౌండేషన్‌ను స్థాపించి తమకు ఉచిత శిక్షణ ఇచ్చినందుకు తాము ఎస్‌ఐ పోస్టులకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి రుణపడి ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంకేఆర్ ఫౌండేషన్ కార్యదర్శి జెర్కొని రాజు, బీఆర్‌ఎస్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, రమేష్ పాల్గొన్నారు. శిక్షణ తరగతులు నిర్వహించిన టీచర్ వెంకట్‌ను ఎస్‌ఐ అభ్యర్థులు సన్మానించారు.

మండల అభివృద్ధికి నిరంతర కృషి

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: కడ్తాల్ మండలాన్ని నిరంతరం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. ఆదివారం వాసుదేవ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారం తండాలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తండాలు, గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ సర్పంచ్ కమ్లీ బీచ్యానాయక్, ఉప సర్పంచ్ రవికుమార్, వార్డు సభ్యులు కిషన్, పాండు, బద్యానాయక్, జైపాల్‌నాయక్, లక్ష్మన్, శ్రీను, హరి, అరుణ్‌కుమార్, రాజేందర్, పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న కమ్లీమోత్యానాయక్